# పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు..

- ఆడబిడ్డగా అండగా ఉంటా..
- మూడుసార్లు ఎంపిటిసిగా గెలిపించిన శ్రీనగర్ ప్రజల రుణం తీర్చుకోలేనిది..
- ఆశీస్సులు.. అభిమానం.. ఆప్యాయత మాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలి
- చివరి శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే ఉంటా..
- శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- కొల్లు పద్మ దంపతులను ఘనంగా సన్మానించిన అభిమానులు, కాలనీ వాసులు



**కొత్తగూడెం, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

పదవికే విరమణ ఉంటుందని కానీ ప్రజా సేవకు కాదని, శ్రీనగర్ కాలనీ వాసుల ఇంటి ఆడబిడ్డగా అండగా ఉంటానని, మూడుసార్లు ఎంపిటిసిగా గెలిపించిన శ్రీనగర్ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, ఆశీస్సులు.. అభిమానం.. ఆప్యాయత తమపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని, చివరి శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే ఉంటానని శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ అన్నారు. ఎంపీటీసీగా కొల్లు పద్మ పదవి విరమణ చేసిన సందర్భంగా బుధవారం కొల్లు పద్మ దంపతులను ఘనంగా సన్మానించిన అభిమానులు, కాలనీ వాసులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. 2006 నుండి ఇప్పటివరకు సుమారు 18 సంవత్సరాల పాటు తమకు ఎంపీటీసీగా ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఒక ఎంపీటీసీలా కాకుండా మా ఇంటి ఆడబిడ్డగా ప్రతి ఒక్కరితో ఎంతో అన్యోన్యంగా ఆప్యాయంగా చిన్నవారు అయితే అక్కలా పెద్దవారు అయితే చెల్లెలా కలిసి మెలిసి ఉంటారని తెలిపారు. ఏ టైంలో అయినా సరే ఆపద ఉంది అని ఒక్క ఫోన్ చేయగానే నిముషాలలో వాలిపోయి సమస్య



పరిష్కారం అయ్యే వరకు పోరాడే వ్యక్తి కొల్లు పద్మ అన్నారు. వితంతువు మహిళలు ఒక్కరు ఇద్దరు తమ పరిస్థితి బాగోలేదని ఏమైనా సాయం చేయమని అడిగితే ఆమె వంద మంది వితంతువులు, పేద మహిళలకు ఒక్కొక్కరికి 25 కిలోల లెక్కన బియ్యం ఇచ్చిన ఘనత కొల్లు వారి కుటుంబానికే దక్కుతుందన్నారు. ఇలాంటి వారు మాకు ఎంపీటీసీగా ఉండటం మాకు చాలా సంతోషంగా ఉందని, ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం పేర్కొన్నారు. అంగన్వాడీ స్కూల్స్‌లో ఏ కార్యక్రమం జరిగినా ముందుండి నడిపిస్తారని, గర్భిణీలకు శ్రీమంతం దగ్గర నుండి పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం ఇలా అన్ని ప్రోగ్రామ్స్‌కి రావడమే కాకుండా వాటికి అయ్యే ఖర్చు పెట్టుకుంటారన్నారు. ఒక్క అంగన్వాడీలకే కాదు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కూడా చిన్నారుల చదువుకు సంబంధించినవి ఏర్పాటు చేయడమే కాకుండా ఇందిరానగర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తన సొంత ఖర్చులతో పెయింటింగ్ వేయించారని గుర్తు చేశారు. సీనియర్ మాజీ ఎంపీటీసి కొల్లు పద్మ శ్రీనగర్ మాట్లాడుతూ.. 2006 నుండి ఇప్పటి వరకు వరుసగా మూడు సార్లు తనను ఎంపీటీసీగా గెలిపించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతి అక్కాచెల్లెళ్ళకు అన్నాతమ్ముళ్ళకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా శిరసు వంచి నమస్కరించి దన్యవాదాలు తెలుపుతూ మీ ఆశీస్సులు మీ అభిమానం మీ ఆప్యాయత మాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.



## ఏరియా జీఎంను కలసిన ఎండీ రజాక్

**కొత్తగూడెం, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

శ్రీరాంపూర్ ఏరియా నుండి 50మంది జనరల్ మజ్దూర్‌లు, మణుగూరు ఏరియా నుండి 15మంది టెక్నీషియన్‌లు వస్తున్నందున పీవీకే 5లో సర్ ప్లస్ అయిన జనరల్ మజ్దూర్‌లు, టెక్నీషియన్‌లను జెవిర్ ఓసికి డెప్యూటేషన్ పై పంపించుటకు కేజీఎం ఏరియా యాజమాన్యం ఏర్పాట్లను చేస్తుంది. ఈ విషయమై ఐఎన్‌టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కేజీఎం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజును కలసి పీవీకే 5 నుండి జెవిర్ ఓసికి డెప్యూటేషన్‌పై పంపించే జనరల్ మజ్దూర్, టెక్నీషియన్‌లను సీనియారిటీ ప్రకారం పంపించాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన జీఎం తప్పకుండా సీనియారిటీ ప్రకారమే పంపించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ విషయంలో జనరల్ మజ్దూర్‌లు, టెక్నీషియన్‌లు, ఆందోళన చెంద్ధవద్దని ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ఏరియా నందు దోమలు విపరీతంగా పెరిగినందున వైరల్ ఫీవర్ ఎక్కువగా వస్తున్నందున, ఉద్యోగులు కుటుంబ సభ్యులందరూ జ్వరాల బారిన పడుతున్నందున, ఫాగింగ్ త్వరగా చేయించాల్సిందిగా జిఎం గారిని కోరడమైనది. సానుకూలంగా స్పందించడం జరిగింది.




## న్యాయవాద దంపతులపై పోలీసుల దాడి దారుణం

### కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కొత్తగూడెం, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

జనగామ జిల్లాలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గద్దల అమృతరావ్ వారి సతీమణి గద్దల కవిత దంపతులు తమ క్లైంటును కలవడానికి స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లగా అక్కడ పోలీసులు వారిపై దాడి చేసి కొట్టడం సహించలేని నేరమని, న్యాయ వాదులపై పోలీసులు దాడులకు పాల్పడడం అత్యంత దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు తోటమల్లేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు డి రవి కుమార్, సాదిక్ పాషా, ఎన్ ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# భట్టితో కూనంనేని భేటీ

## కేటీపీఎస్, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు భేటీ అయ్యారం, ప్రగతి భవన్లోని విక్రమార్క ఛాంబర్లో బుధవారం భేటీ ఐన కూనంనేని నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లడంతోపాటు లేఖలు అందించారు. ఈ మేరకు భేటీ అంశాలను మీడియాకు వివరించారు.

పాల్వంచ ధర్మల్ విద్యుత్ కర్మాగారంలో ఇటీవల తొలగించిన ఏ, బి, సి ప్లాంట్ల స్థానంలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుకు సంబందించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ, 800 యూనిట్ల ఉత్పత్తి సామర్ధ్యంతో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలనీ మంత్రిని కోరినట్లు తెలిపారు. కేటీపీఎస్ నందు చోటు చేసుకున్న రూ. రెండు వేల కోట్ల స్క్రాప్ కుంభకోణంలో పాత్రధారులు, సూత్రదారులు అవినీతిని, అక్రమాలు నిగ్గు తేల్చే విషయంలో జాంప్యం చోటు చేసుకుంటోందని, దీనిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని భట్టిని కోరినట్లు, ఈ కొంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి ప్రజల ఆస్తిని కాపాడాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. పిఆర్సీ కోసం చట్టబద్దంగా సమ్మె చేసిన ఉద్యోగులను అసబ్బద్దంగా బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ బదిలీలను నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతిపాదనలో ఉన్న, జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

ఏడు నెలల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సంపూర్ణ సహాయ సహకార అందిస్తుండటంపై కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో నూతన భూగర్భ



గనులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అస్థిత్వాన్ని కాపాడాలని కోరినట్లు తెలిపారు. పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలుచేయడంతోపాటు, ప్రస్తుతం సింగరేణి క్వార్టరులో నివసించి పదవి విరమణ పొందిన కార్మికులకు వారు నివసించే క్వర్టార్లను కూల్చివేసి విధానానికి స్వస్తిచెప్పి వారికే కేటాయించి సొంతింటి కల నెరవేర్చాలని కోరినట్లు తెలిపారు. అతితక్కువ పెన్షన్ వచ్చే సింగరేణి మాజీ కార్మికులకు ప్రతుత్వ పెన్షన్ మంజూరి చేసి వారిని ఆర్ధికంగా ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. మాజీ కార్మికులకు సంస్థ ద్వారా చెల్లించే పెన్షన్ పెంచేవిధంగా కేంద్రప్రభుత్వం చొరవ తీసుకున్న విధంగా ప్రతిపాదించాలని భట్టిని కోరానని తెలిపారు.